
# పేరెంట్ టూల్ కిట్

మీ పిల్లల వైద్యుడిని (పిడియాట్రిషన్ ని) కలిసే ముందు ఎలా సిద్ధం కావాలి?

**వైద్యుడిని కలిసే ముందు ఎందుకు సిద్ధంగా ఉండాలి?** అని మీరు అనుకోవచ్చు నిజానికి, దానికి మంచి కారణాలు ఉన్నాయి.

మీ పిల్లల పరిస్థితిని సరిగ్గా అర్థం చేసుకుని, సరైన నిర్ధారణ, సలహా మరియు చికిత్స అందించడానికి వైద్యులకు తగిన సమాచారం అవసరం. వారు ఈ సమాచారాన్ని ప్రధానంగా మూడు విధాలుగా పొందుతారు:

- మీ పిల్లల గత ఆరోగ్య, అభివృద్ధి గురించి **మిమ్మల్ని ప్రశ్నించడం ద్వారా**
- మీ **పిల్లలను పరీక్షించడం ద్వారా**
- **అవసరమైన వైద్య పరీక్షల ద్వారా**



**మీ పిల్లల ఆరోగ్యం గురించి ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం ద్వారా మీరు వైద్యులకు ఎంతో సహాయపడగలరు.**

త్వరిత నిర్ధారణ మరియు సకాలంలో మద్దతు అందించడంలో మీ భాగస్వామ్యం ఎంతో సహాయపడుతుంది.


©Copyright 2017

Nayi Disha
inform · connect · empower

# పేరెంట్ టూల్ కిట్

వైద్యుడిని కలిసే ముందు మీరు సిద్ధం చేసుకోవాల్సిన **ఐదు** రకాల వివరాలు:

1. మీ పిల్లల గురించి మిమ్మల్ని ఆందోళనకు గురిచేస్తున్న విషయాల జాబితాను సిద్ధం చేయండి.



- **మీ ప్రధాన ఆందోళన** ఏమిటి అనేది ఆలోచించండి
- అలాగే ఇతర ఆందోళనలను కూడా గుర్తించండి.
  ఉదాహరణకు:
  - సాధారణ ఆరోగ్యం
  - అభివృద్ధి, ఉదాహరణకు ఎదుగుదలలో పురోగతి,
    - నడవడం
    - మాట్లాడడం
    - నేర్చుకోవడం
    - వినికిడి
    - చూపు

2. మీకు **మొదటగా కలిగిన ఆందోళన** ఏమిటి? దానిని మీరు **ఎప్పుడు గమనించారు**?

3. **కాలక్రమేణా** ఆ ఆందోళనలు **ఎలా మారాయి?**

4. ఆహారం తీసుకోవడం, నిద్రపోవడం, టాయిలెట్ అలవాట్లు వంటివి మీ **పిల్లల రోజువారీ అలవాట్లపై ఎలాంటి ప్రభావం చూపించాయి**?

5. గతంలో మీ పిల్లలకు ఏవైనా పరీక్షలు లేదా చికిత్సలు చేయించారా? అవి మీ పిల్లల ఆరోగ్యం పై ఎలాంటి ప్రభావం చూపించాయి.


©Copyright 2017

# పేరెంట్ టూల్ కిట్

## మీ వైద్యుడిని ఏమి అడగాలి?

- మీరు పిల్లలకు తల్లిదండ్రులు అని గుర్తుంచుకోండి.
- మీ పిల్లలకు సహాయం చేసే ప్రక్రియలో పూర్తిగా భాగస్వామ్యం కావడం మీ హక్కు, బాధ్యత మరియు కర్తవ్యం.
- మీ పిల్లల ఆరోగ్యం గురించి సందేహాలు అడగడానికి సంకోచించవద్దు.

## వైద్యులను కలిసే సందర్భంలో మీరు అడగాల్సిన ఐదు ముఖ్యమైన ప్రశ్నలు

- **మీ పిల్లల పరిస్థితి గురించి వైద్యుల అభిప్రాయం ఏమిటి? లేదా వారి అంచనా ప్రకారం సమస్య ఏమై ఉండవచ్చు?**

వైద్యులు చెప్పిన విషయం మీకు అర్థం కాకపోతే, దానిని సులభమైన భాషలో వివరించమని అడగండి.

**మీ పిల్లల ఆరోగ్యం గురించి పూర్తిగా అర్థం చేసుకోవడానికి మరిన్ని ప్రశ్నలు అడగడానికి ఎలాంటి సంకోచం వద్దు.**

- **ఇంకా ఏ పరీక్షలు తప్పనిసరిగా చేయించాల్సి ఉందో అడగండి.**

అవసరం లేని పరీక్షలు మీ పిల్లలకు చేయించకూడదని వైద్యులకు చెప్పడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదు. ముఖ్యంగా, CT స్కాన్ లేదా ఎక్స్-రే వంటి రేడియేషన్‌కు గురిచేసే పరీక్షలు, లేదా MRI వంటి అసౌకర్యం కలిగించే పరీక్షల అవసరం గురించి వివరంగా తెలుసుకోండి.

**ఒక పరీక్ష తప్పనిసరిగా చేయాలా, లేక దానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయా అనే విషయాన్ని అర్థం చేసుకోవడం అవసరం.**

 ©Copyright 2017

# పేరెంట్ టూల్ కిట్

- వైద్యులు మందులు సూచిస్తే, వాటి **ఉపయోగం మరియు** వాటిని **ఎంతకాలం తీసుకోవాలో** తెలుసుకోండి.


మీరు వాడుతున్న మందుల గురించి తెలుసుకోండి. ఒక మందును ఎందుకు సూచించారో వైద్యులను అడగండి. సూచించిన మందుల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి తెలుసుకోవడానికి ఎలాంటి సంకోచంవద్దు.

ముఖ్యంగా అభివృద్ధికి సంబంధించిన సమస్యను గుర్తించినట్లయితే, దాని గురించి మరింత సమాచారం కోసం వైద్యులను అడగండి.

**మీ పిల్లలకు సహాయపడటంలో సరైన సమాచారం మీకు ఎంతో ఉపయోగపడుతుంది.**

మీ పిల్లల పరిస్థితికి సంబంధించిన నిపుణులు, థెరపిస్టులు, స్థానికంగా ఉన్న తల్లిదండ్రుల మద్దతు సమూహాలు మరియు సమాచార కేంద్రాల గురించి తెలుసుకోండి. ఈ విషయాల గురించి మీ వైద్యులు మీకు ఉపయోగకరమైన సమాచారం అందించగలరు.

**మీ పిల్లల కోసం పనిచేస్తున్న థెరపిస్టులు ఒకరితో ఒకరు సమన్వయంతో సమాచారాన్ని పంచుకుంటే, పిల్లలకు అందే మద్దతు మరింత మెరుగ్గా ఉంటుంది.**






©Copyright 2017